సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 6 మే 2024
పేజీలు : 10

## పార్లమెంట్ ఎన్నికలను పండుగ వాతావరణం నిర్వహించాలి

### కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 05): జిల్లాలో శాంతియుతంగా నిష్పక్షపాతంగా పండుగ వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకుడు రాజేంద్ర కుమార్ కటారియా అన్నారు. ఆదివారం లోక సభ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన రాజేంద్ర కుమార్ కటారియా వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి లతో కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. మిగతా 3లో

# తుక్కుగూడ సాక్షిగా ప్రతిపక్షాలను తుక్కుతుక్కుగా ఓడించాలి



- బీజేపీ తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడే సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీని గెలిపిస్తే రిజర్వేన్లు పూర్తిగా రద్దు చేస్తారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతారు
- విశ్వేశ్వర్ రెడ్డి ఎవరికోసం పనిచేస్తున్నారో ప్రజలు గుర్తుపెట్టుకోవాలి
- రిజర్వేషన్ల కోసం ప్రశ్నిస్తే డిల్లీ పోలీసులతో అరస్టులు చేస్తారా ?
- తెలంగాణ సెంటిమెంటుతో లక్ష కోట్లు దోచుకున్నోడు ఒకడు, ఆదాని అంబానీకి దోచిపెట్టింది ఇకొకడు
- ముడు నెలల్లో ఐదు గ్యారంటీలు అమలు 33వేల ఉధ్యోగాలు ఇచ్చాం
- దేశంలో మార్పు తుక్కుగూడ నుండే మొదలైంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




శంషాబాద్-మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మే 05) : ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంషాబాద్-తుక్కుగూడలో కాంగ్రేస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజీత్‌రెడ్డికి మద్దత్తుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంజీత్‌రెడ్డితో కలిసి రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుద్దేశించి మాట్లాడుతు కాంగ్రేస్ తరపున రంజీత్‌రెడ్డిని గెలిపించడానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు బీజేపీ 400 సీట్లను గెలిచి రిజర్వేన్లు రద్దుచేసి శాశ్వితంగా రాజ్యాంగం రద్దుచేయాలని చూస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. బడుగు బలహీన వర్గాలను నిర్వీర్య పర్చి ఆదాని అంబానీకి దేశాన్ని తాకట్టు పెట్టాలని చూస్తున్నారు. విశ్వేశ్వర్ రెడ్డి ఎవరికోసం పనిచేస్తున్నారో మీరు గుర్తుపెట్టుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం ప్రశ్నిస్తే డిల్లీ పోలీసులతో అరస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. లక్షలాదిమంది కాంగ్రేస్ కార్యకర్తల అండతో బీజేపీని బొందపెట్టాలన్నారు. మిగతా 2లో

## దేశ ప్రధానిగా ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ కాబోతున్నారు



- దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి విస్తుంది.?కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్ రెడ్డి ఎన్నో పాపాలు చేశారు
-బీజేపీ అభ్యర్థి కొండాను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం
- గోశామహల్ ఎమ్మెల్యే రాజ్ సింగ్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మే 05)ః భారత దేశ ప్రధానిగా ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ కాబోతున్నారని బీజేపీ పార్టీ సీనియర్ నేత,గోశామహల్ ఎమ్మెల్యే రాజ్ సింగ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు సాయంత్రం తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్ సింగ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న రంజీత్ రెడ్డి ఎన్నో పాపాలు చేశాడని,గుడ్ల స్కాం,ఆంజనేయ టెంపుల్ కూల్చివేసి పెద్ద పెద్ద బిల్డింగ్ లు కట్టడాని ఎన్నో భూములు కబ్జా చేశాడని రాజ్ సింగ్ మండిపడ్డారు.రంజీత్ రెడ్డి పాపాలు ఊరికే పోవన,ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఎం.ఐ. ఎం పార్టీ,కాంగ్రెస్ పార్టీ తొడుదొంగల పార్టీ అని ఆయన అన్నారు. మిగతా 3లో

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు కృషి చేయాలి

### మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 05) : బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించాలని ఆదివారం డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, యువనేత కౌశిక్‌రెడ్డిలతో కలిసి చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మిగతా 2లో

# తుక్కుగూడ సాక్షిగా ప్రతిపక్షాలను తుక్కుతుక్కుగా ఓడించాలి

**మొదటిపేజీ తరువాయి...** బీజేపీ అంటే బ్రిటిష్ జనతాపార్టీ ప్రజల మధ్య పంచాయతీపెట్టి రిజర్వేషన్లు రద్దుచేయాలని చూస్తున్నారు. డిసెంబర్‌లో బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ కార్యకర్తలు బొందపెట్టారన్నారు. ఈ దేశంలో గొప్ప మార్పు తుక్కుగూడ నుంచే జరిగిందన్నిరు. పాంచ్ గ్యారంటీ పచ్చీస్ న్యాయ్‌తో తుక్కుగూడ నుండే శంఖారావం పూరించామన్నారు. అందుకే బీజేపీ నిద్రపడతలేరన్నారు. మనం హిందువులం కావా పూజలు చేయలేదా ఎవరో మనకు నేరపాలా అని ప్రశ్నించారు. నేడు బీజేపీ నాయకులను ప్రశ్నిస్తున్నా రేషన్ బియ్యంలో పసుపు కలిపి దేవుడి అక్షింతలన్నారు. దేవుని పేరుతో రాజకీయ్యం చేస్తున్న మీరు బంగపడక తప్పదన్నారు. రాముడికి మేము పూజిస్తాం దేవుడు గుడిలో వుండాలి భక్తి మదిలో వుండాలన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సెంటిమెంటు అడ్డంపెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నోడు ఒకడైతే రాముడి పేరు అడ్డంపెట్టుకుని ఆదానికిఅంబానీకి దోచిపెట్టింది మరొక్కడన్నారు. యువతకు ఉద్యోగాలులేక పట్టించుకోలేదు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చేయనందుకు బీజేపీ ఓటెయ్యాలా బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీని పొలిమేరలు దాటేదాకా తరుమలాలి. నేడు దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరముంది పేద బడుగు బలహీన వర్గాలకు సమ న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చేవెళ్లపై గెలిపించుకోవాలని అన్నారను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నులల్లో ఐదు గ్యారంటీలను అమలు చేశాం మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పదిలక్షల ఆరోగ్య పథకం, పేదలకు 200 యూనిట్ల ఉచిత కరంటు, 22వేల కోట్ల నిధులతో ఇందిరమ్మ గ్రుహపథకం అమలు చేసినాం, 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కనుకనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. త్కుగూడ కాంగ్రెస్‌కి శుభసూచకం ఇక్కడి నుండి ఆరు గ్యారంటీలలు మొదలు పెట్టాం ఇక్కడి నుండి ఎన్నికల శంఖారావం మొదులు పెట్టాం అన్నారు. త్కుగూడాక్షిగా ప్రతిపక్షాలను తుక్కుతుక్కుగా ఓడింలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రావాలన్నా రంజీత్‌రెడ్డిని ఓటేసి గెలిపించ లన్నారు. మూసి సుందరీకరణ కావాలన్నా కేంద్రం నిధులు కావాలన్నా రంజీత్‌రెడ్డిని గెలిపించాన్నారు. సబితారెడ్డి బీజేపీకి గెలిపించాలంటున్నారు ఇది ఎంతవరకు న్యాయమో అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కి ఓటేస్తే మూసిలో వేసినట్టే అందుకే రంజీత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఏమిచ్చింది గాడిదగుడ్డు, మోడీ ఏంతెచించందు గాడిద గుడ్డు అని లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, పారిజాతనర్సింరెడ్డి, బొక్క జంగారెడి, ఏనుగు జంగారెడ్డి, బోద మాదవ రెడ్డి సునితా అంద్యానయక్, బొర్ర జ్ఞానేశ్వర్, కస్తురి నరేంద్, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో వై.అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్, సాయిబాబా నగర్ కాలనీలలో దేప భాస్కర్ రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు అమరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉన్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమని, తెలంగాణలో అమలవుతున్న కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు తూచా తప్పకుండా అమలుపరిచే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు మరిన్ని పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి,లక్ష్మణ్,కళ్యాణ్, రాజు నాయక్, రేణుక, సరస్వతి, సంతోష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు కృషి చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారంలో విపలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికే గ్యారంటిల అమలులో కాంగ్రెస్ విఫలం కాగా, పదేళ్ల పాలనలో ప్రజాసంక్షేమం పట్టక, తెలంగాణకు నయా పైసా సహాయం చేయకపోగా విభజన హామీలు అమలు చేయకుండా దేశవ్యాప్తంగా విద్యాలయాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి ఇవ్వలేదని మండిపడ్డారు. వరదలు వస్తే కూడా పైసా ఇవ్వలేదని, మళ్లి బీజేపీ కూడా గ్యారంటిలు అంటూ ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని, ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు గతంలో కేసీఆర్ బీఆర్ఎస్ తరపున నిలబెడితే ఎంపీలుగా గెలిపించారని, మళ్లి మూడోసారి బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించాలన్నారు. ఇద్దరు ఎంపీలుగా ఉన్నప్పుడు కౌకుంట్ల గ్రామానికి ఎలాంటి నిధులు ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రైతు బంధు రూ.15వేలు, రెండు లక్షల రుణమాఫీ, రూ.4వేల పెన్షన్లు, మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు నిరుద్యోగ భృతి లాంటి వాగ్దానాలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మళ్లి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని, ప్రజలు నమ్మడం లేదన్నారు. తెలంగాణ వాణి పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లు ఏమి చేయలేదని, మోడీని చూసి ఓట్లు వేయమని బీజేపీ అభ్యర్థి అభ్యర్థిస్తున్నారన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని, ఒక్క విద్యాలయం ఇవ్వలేదని, పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేసీఆర్ కష్టాల్లో ఉన్న రైతుల వద్దకు వెళ్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని, ప్రజల పట్ల, రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, డైరెక్టర్లు మహేశ్, కృష్ణ, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటు, మహేందర్, దండు సత్తి, దర్శన్, రాంప్రసాద్, మాణిక్యరెడ్డి, గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమలుకు సాధ్యంకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

★మహేశ్వరం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 05): అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని మహేశ్వరం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి విమర్శించారు. చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా,మరోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిని చేయాలనే సంక ల్పంతో ఆదివారం కందుకూరు మండలం దెబ్బడగూడలో బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు మహజన్ సంపర్క్‌లో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్దాలు చెప్పిన ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేయాలని ముందే నిర్ణయించుకున్నారని అన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధించాలంటే ప్రధాని నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావాలని కోరారు. చేవేళ్ళలో నీతి నిజాయితికి మారుపేరైనా కొండాను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి, కళ్ళెం సుధాకర్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, కళ్ళెం చెన్నారెడ్డి, కొంతాల మోహన్‌రెడ్డి, ద్యారంగుల శ్రీరాములు, టంకరి మధుసుధన్‌రెడ్డి, కళ్ళెం సురేందర్‌రెడ్డి, మోటే జంటయ్య, బండ నర్సింహ, బడక శ్రీనివాస్, ఎల్మటి అశోక్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, కళ్ళెం వినోద్‌రెడ్డి, కళ్ళెం విక్రమ్‌రెడ్డి, అరవింద్, సామల జితేందర్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, చెంచు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ డివిజన్లో కారుకు సంపూర్ణ మద్దతు

★ అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05): భారత రాష్ట్ర సమితి చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ సం రెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారన్నాడు ప్రచారం చేశారు. భారత రాష్ట్ర సమితి చేసిన అభివృద్ధిని చూసి కాసాని జ్ఞానేశ్వరుని గెలిపించాలని ఆయన కోరారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక చేసింది ఏమీ లేదని కేవలం మహిళలు కొట్లాడుకోటానికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేసేందుకు మాత్రమే చేశారని మిగిలిన ఆరు హామీలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు....? మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలి అంటే పార్లమెంటులో మన కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించుకోవాలని అన్నారు. నాలుగో డివిజన్ కాలనీవాసులందరూ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి స్పందనతో కాలనీ కాలనీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఆయన అమరావతి కాలనీ, షిరిడి నగర్, కాకతీయ కాలనీ లో ఇంటింటి ప్రచారం లో తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో సంరెడ్డి సంజీవరెడ్డి, మహేందర్ రావు, రాజేష్, రాజు, శ్రీనివాసరెడ్డి, సందీప్, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, శ్రీశైలం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జన్వాడలో బిజెపి ఇంటింటి ప్రచారం



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 5) ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృాఎద్ధి సంక్షేమ పథకాలే బిజెపి అభ్యర్థిని గెలిపిస్తాయని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం తెలిపారు. జన్వాడ గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు గౌడిచర్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడీ చేసిన అభివృాఎద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ అభివృాఎద్ధి పథకాలను వివరించారు. చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృాఎషి చేయాలని సూచించారు. దేశానికి సుస్థిర పాలన అందించే సత్తా భారతీయ జనతా పార్టీకి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, మండల పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, మున్సిపల్ బిజెపి ఇన్చార్జ్ వాసుదేవ్ కన్నా, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్, రాజ్ కుమార్, ,పండిత్ రావు, బీజేవైఎం అధ్యక్షులు లోకేష్, వెంకటేష్, శ్రీకాంత్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బీజేఎంసీలో రక్తదాన శిభిరం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ 18 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ ఆరవ వార్డు ఇంచార్జ్ బుర్ర సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే నా లక్ష్యం

### ★ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్





మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 05): పీర్జాదిగూడ కార్పొరేషన్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బి ఎం. సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. పీర్జాదిగూడ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పర్వతాపూర్లో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆదివారం వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలనను తెలంగాణ సబ్బండ వర్గాలు ఆమోదిస్తూ బలపరుస్తున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ చిచేపడుతున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగుతోందని తెలిపారు. కార్పొరేటర్ స్వాతి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తాను కాంగ్రెస్లో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు అమర్సింగ్, యాసారం మహేశ్వరి, కో-ఆప్షన్ సభ్యుడు బొడిగె రాందాస్ గౌడ్, నాయకులు దర్గ దయాకర్ రెడ్డి, పాశం రాజు యాదవ్, దేశగోని శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాకు మద్దతుగా కొడుకు, కోడలు ప్రచారం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 05): చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కుటుంబ సభ్యులు జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలోని పలు గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు విశ్వజిత్ రెడ్డి, కోడలు రిషికా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సారి లోక్ సభ సభ్యుడిగా చేవెళ్ల ప్రజలు సత్తా ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడానికి దేశం మొత్తం సిద్ధంగా ఉందని అందులో చేవెళ్ల ప్రయాణం కూడా భాగం కావాలని విశ్వజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని, వీటిని మరింత చేరువ చేసేందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి విజన్ ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భుజంగ రెడ్డి, రాములు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న ఇంటర్వ్యూ లకు హాజరు కావాలి

### ★ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 05): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ కేడర్ల నియామకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి తుది మెరిట్ అండ్ సెలక్షన్ జాబితా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, అధి కారిక వెబ్సైట్లో https://medchal-malkajgiri. telangana.gov.in/ అప్లోడ్ చేయబడిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ, ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 6న ఉదయం 11.00 గంటలకు తప్పని సరిగా అన్ని అవసరమైన పత్రాలను తీసుకుని తమ కార్యాలయం లో హాజరు కావాలని ఆయన సూచించారు.

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు

### ★ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 05): దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్ అన్నారు. చౌడపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన 50మంది టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ప్రహ్లాద్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం ధర్మం కోసం పాటుపడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. దేశం బాగుండాలి అంటే బిజెపికి ఓటేయాలని చెప్పారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షుడు బందయ్య, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజిలయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కూల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, మండల ప్రధాన కార్యదర్శి అనుమంతు, పాండు నాయక్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం, యువ నాయకులు రఘు, చెన్నయ్య, రమేష్, వెంకటేష్, నర్సోజి, పార్టీలో చేరిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి-నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి

### ★ భాజపా నాయకులు ఇంటింటికి ఎన్నికల ప్రచారం

### ★ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ పటేల్



పూడూరు మేజర్ న్యూస్ (మే 05): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ పటేల్ పేర్కొన్నారు.దేశ అభివృద్ధి జరగాలంటే బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ మూడోసారి అధికారం చేపట్టాలని సూచించారు ఆదివారం మండల పరిధిలోని గొంగుపల్లి గ్రామంలో భాజపా నాయకులతో కొండవిశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలకు వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులేనని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదిని మూడోసారి గెలిపించాలని, బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాఘవేందర్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, మండల ఇన్చార్జి రామ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్,బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, బూత్ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు సత్యం, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను పండుగ వాతావరణం నిర్వహించాలి





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సిద్దలూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల నందు 122, 123 పోలింగ్ స్టేషన్, వికారాబాదు జిల్లా సంగం లక్ష్మి బాయి హై స్కూల్ నందు 137 నుండి 140 వరకు ఉన్న పోలింగ్ స్టేషన్లను ఈ సందర్భంగా పరిశీలించారు. త్రాగునీరు, ఫ్యాన్స్, విద్యుత్, టైలెట్స్ కనీస సౌకర్యాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు సమాచార స్లిప్పు పంపిణి తోపాటు పోలింగ్ తేదీని తెలపాలని సూచించారు. అనంతరం మేరీ ఏ నాట్స్ స్కూల్ లో గల లోకసభ ఎన్నికల ఇవిఏంల పంపిణీ, రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. సెక్టోరియల్ అధికారుల విధులపై అరా తీశారు. వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ను జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలసి సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఎంత మంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్, సువిధ, సి విజిల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని సోషల్ మీడియా తదితర విభాగాలను పరిశీలించారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తదనంతరం కల్లెక్ట్రేట్ కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , ట్రినీ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్కేంద్రాన్ని సందర్శించి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని సూచించారు. కలెక్టర్ ఎన్నికల విధులు, పోలింగ్ పర్సనల్స్ ట్రైనింగ్ , ఓటర్ల సమాచారం, జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. ఈ సమావేశం లో జడ్పి సిఇఓ సుధీర్, డిఆర్డిఎ శ్రీనివాస్, డిపిఆర్ఓ చెన్నమ్మ , ఎన్నికల విభాగం సుపరింటెండెంట్ శ్రీనివాస్, తహసీల్దారు లక్ష్మి నారాయణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధానిగా ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ కాబోతున్నారు

**మొదటిపేజీ తరువాయి...** ఎం.ఐ.ఎం పార్టీ నేత అక్బర్ ఉద్దీన్ ప్రజల రక్తం తాగుతున్నాడని ఆయన మండిపడ్డారు. బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విష్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ సత్తాను ఈ ఎన్నికల్లో చూపాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని మోదీ దేశాన్ని రక్షిస్తూ పెదాలను ఆడుకుంటున్నాడని ఆయన అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లిం ల రిజర్వేషన్లు రద్దు చేస్తామని తెలిపారు. రంజీత్ రెడ్డి ఎన్నో స్కామ్ లకు పాల్పడ్డాడని ఆయన పేర్కొన్నారు. తమ వ్యాపారాలను రక్షించుకోడానికే కాంగ్రెస్ పార్టీలో చేరాడాని విమర్శించాడు. సీఎం రేవంత్ రెడ్డి బోగస్ మాటలు మాట్లాడుతున్నారని రుణమాఫీ చేస్తాం అని ఎదో తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నాడని వినర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నేతలు:ఉప్పరి రమేష్ కుమార్,బాలేశ్వర్ గుప్తా,యాదవ్ రెడ్డి,మల్లేశం,కృష్ణ ముదిరాజ్,సాయి రెడ్డి,వెంకట్,పటేల్ విజయ్ కుమార్,కౌన్సిలర్లు:సాహు శ్రీలత,లలిత తోపాటు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 05): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ చూసి చలించి పోయి వారు సొంత వాహనంలో తీసుకెళ్లి ఆసుపత్రి కి తరలించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ప్రమాదాల్లో గాయపడి సాయం కోసం ఎదురుచూస్తున్నవారికి ఆపన్న హస్తం అందివ్వాలని తన చేతల ద్వారా చాటి చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని సమీపంలోని అపెక్స్ హాస్పిటల్ చేర్పించి యాజమాన్యంతో మాట్లాడి గాయపడిన వారికి మెరగైన వైద్య సేవలను అందించాలని ఆసుపత్రి యాజమాన్యం ను కోరడం జరిగిందని తెలిపారు. గాయపడిన వారిని దగ్గరుండి చూసుకోవాలని తన కార్యాలయ సిబ్బందికి సూచించమని తెలిపారు.

# మతోన్మాదాన్ని ఓడిద్దాం .. దేశాన్ని బీజేపీ నుంచి రక్షించుకుందాం



▶▶ భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి యాచారంలో ఎన్నికల ప్రచారం

▶▶ ప్రశ్నించే గొంతును.. అవకాశం కల్పించండి

▶▶ సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి రాఘవులు



యాచారం మేజర్ న్యూస్ ( మే 05) మతోన్మాదులను ఓడించి దేశాన్ని బీజేపీ నుంచి రక్షించాలని సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఆదివారం అనంతరం.... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యాచారం మండలం లోని మంతన్ గౌరెల్లి .మాల్. చింతపట్ల .నల్లవెల్లి. కొత్తపెల్లి. మేడిపల్లి .నంది వనపర్తి. యాచారం .చౌదర్పల్లి. ధర్మాన గూడెం చింతుల్ల . గ్రామాలలో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ దేశాన్ని బీజేపీ ప్రభుత్వం విచ్చినం చేస్తుందని అన్నారు. మరోసారి బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని తొలగించే ప్రమాదం ఉందని , అలాగే నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు ఇలా ప్రతి ఒక్క ధర పెంచుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపిన బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పిలుపునిచ్చారు. యూపీఏ ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సిపిఎం పోరాట ఫలితంగా నే విజయం సాధించిందన్నారు. అటువంటి పథకాన్ని బిజెపి నిర్వీర్యం చేస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే రాజకీయ నాయకులకు టిక్కెట్లు ఇవ్వడం ఆయన తప్పుపట్టాడు. సంతలో పశువులను కొనుగోలు చేసినట్టు ఓటర్లను కొనుగోలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలంటేనే డబ్బు మద్యానికి అధికారం చేతికించుకోవడానికి ఎంత తెగింపుకైనా చేస్తున్నారని రాజకీయ పార్టీల నేతలపై మండిపడ్డారు. ప్రజల కోసం ప్రజా హక్కుల కోసం పార్లమెంటులో వినిపించడానికి సిపిఎం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బిజెపి అధికారంలోకి వస్తే మన భారత రాజ్యాంగాన్ని తొలగించి రాజ్యాంగం స్థానంలో మన ధర్మాన్ని తీసుకొచ్చి ప్రజలను మనుషులుగా చూడలేని పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ★సిఐటియు జాతీయ నాయకులు కామ్రేడ్ సాయిబాబా , సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ. రాష్ట్ర కమిటీ సభ్యు లు పెసరకాయల జంగారెడ్డి., సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ , సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భాస్కర్ , సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పడాల యాదయ్య . ఆలంపల్లి నరసింహ, దుబ్బాక రామ్ చందర్ , అంజయ్య , శ్రీనివాస్ రెడ్డి , శ్యాంసుందర్ , యాచారం మండల నాయకులు అలంపల్లి జంగయ్య , చందు నాయక్ , తావు నాయక్ , శ్రీమన్నారాయణ , మల్లేష్ , ఉడుతల జంగయ్య ,పిరాటి వెంకటయ్య, ముచ్చర్ల లాజర్ , కావాలి జగన్ , దంతుక పెద్దయ్య. సిహెచ్ సత్యం. అచ్చన్న రమేష్ మస్కు గణేష్ మస్కు. రూపేందర్, మస్కు అరుణ. పుష్ప. కందుకూర్ కుమార్. మస్కు సురేష్. కొంద్రు శ్రీను. కొంద్రు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి




శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 5) రంజిత్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ తెలిపారు . శంకర్ పల్లి మున్సిపల్ లోని మణి గార్డెన్ లో బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా సమన్వయంతో ముందుకు సాగి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృాఎద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని అత్యంత భారీ మెజార్టీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని సూచించారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, టిపిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, సీనియర్ నాయకులు నాయకుడు ఎజాస్, ప్రవీణ్ కుమార్, రవీందర్ రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, సురేందర్ గౌడ్, అశోక్ కుమార్, చంద్రమౌళి, ప్రకాష్, శ్రీశైలం, శ్రీధర్, రామచందర్, శ్రీనాథ్ గౌడ్, బద్దం కృాఎష్ణారెడ్డి, షేరి అనంతరెడ్డి , ప్రశాంత్, బలవంత రెడ్డి,మహబూబ్ హుస్సేన్, పాండురంగారెడ్డి , చంద్రమౌళి పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 05): చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాచులూరు గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ చారీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ......కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. దేశంలో సంక్షేమం చేసింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే చేసిందని పేర్కొన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో పేదోడిని దోచి పెద్దోడిని పెట్టడం తప్ప బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం వస్తే ఇటు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చేందుతుందన్నారు. చేవేళ్ళ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ప్రచారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మూల హన్మంత్‌రెడ్డి, మంద సాయిలు, కళ్ళెం సదానంద్ గౌడ్, బాన లక్ష్మణ్, కృష్ణ రామ్‌భూపాల్‌రెడ్డి, ఉండెల బాబురావు, కంబాల పల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, చెట్టె సత్తయ్య, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎకుల మహేందర్, జాపాల బాల్‌రామ్,యంజాల రవీందర్, బాన పాపయ్య, బాల మల్లేష్, మహేష్, వెంకటేష్ గౌడ్,గుంటి మహేష్, తిర్గమల్ల శ్రవన్, రాజేష్, చేతన్, మణికంత, రాజ్‌కుమార్,కిషోర్, ప్రణయ్, యాదయ్య, నరేష్, సురేష్, ముచ్చర్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**-ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 05) ః కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించి ఓట్లు అడగాలని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఆరు గ్యారంటిలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. దేశ ప్రజలంతా బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వైభవ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదయ్య, నవీన్, గాంధీ తదితరులు ఉన్నారు.

# ఇంట్లోకి వస్తున్న మురుగునీటి తో ప్రజల ఇక్కట్లు

**- దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు**

**- కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం**

**- ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న కుమ్మరి మోహన్‌కుమార్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): ఇంట్లోకి వస్తున్న డ్రైనేజీ నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందిగా మారిందని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని కిస్మత్‌పూర్‌కు చెందిన కుమ్మరి మోహన్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై ఆదివారం ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ నీటి కారణంగా నడిచేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. డ్రైనేజీ దుర్వాసనతో పాటు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. కిస్మత్‌పూర్‌లో 2005 సంవత్సరంలో కుమ్మరి మోహన్ కుమార్ ఇంటిని నిర్మించుకున్నాడు. నాటి గ్రామ కార్యదర్శి ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ఇంటిని ఇంటిని నిర్మించి కుటుంబ సభ్యులతో నివసిస్తున్నట్లు తెలిపారు. తన డ్రైనేజీ నీరు వెళ్లేందుకు అప్పటి పంచాయితీ ఆధ్వర్యంలో వేసిన డ్రైనేజీ పైపులైన్‌లో కనెక్షన్ కలిపి మురుగునీరు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. ఈ ఇంటి పక్కనే 2014 సంవత్సరంలో రాజుగౌడ్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాడు వాస్తు పేరిట మురుగునీరు వెళ్లేందుకు కుమ్మరి మోహన్‌కుమార్ కాంపౌండ్ వాల్ పక్కనే ఉన్న మోహన్ వేయించిన డ్రైనేజీ పైపులైన్ గుండా మురుగునీరు వెళ్లేందుకు పైపును వేసినట్లు తెలిపారు. అనంతరం జీ ప్లస్ ఫైవ్ నిర్మాణాన్ని చేపట్టి అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిర్మాణంలో పది మంది కుటుంబాలు నివసిస్తున్నారని, మురుగునీరంతా ఈ పైపులైన్ గుండా వె ళ్లడం కష్టంగా మారిందన్నారు. గతంలో మున్సిపల్ సిబ్బంది రోడ్డు అవతల ఉన్న ప్రధాన డ్రైనేజీ పైపులోకి ఇరువురికి మురుగునీటి పైపులను కలుపుకునేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో 10 రోజుల క్రితం రాజుగౌడ్ మ్యానుహోల్‌ను కూల్చివేయడంతో మురుగునీరు అలాగే నిలిచిపోతుందని తెలిపారు. ఈ నీరంతా తన ఇంటి ముందు నిలిచిపోయిందన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.



# భారీగా మద్యం పట్టివేత

శంకర్పల్లి మేజర్ న్యూస్( మే 5)..... అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఓ ఇంట్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు ఆదివారం రోజు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో ఓ పార్టీకి చెందిన నాయకుని ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 కాటన్ల మద్యాన్ని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ జీవన్ కిరణ్, సీఐ బాలరాజ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కళ్యాణం...కమనీయం

**- చీర్యాల్ శ్రీలక్ష్మీనృసింహ్మా స్వామి తిరు కళ్యాణం వైభోగమే - స్వామివారి సేవల్లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు ప్రముఖులు - భక్తులకు స్వచ్ఛంధంగా అన్నదానం, మజ్జిగ అందజేత**



కీసర,మేజర్‌న్యూస్ః శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగలా సాగింది. యాదాద్రి ప్రధాన అర్చకులు నృసింహ్మాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఆలయ ఫౌండర్ – చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్వామివారి తీరు కల్యాణ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చి సాయంత్రం వరకు గడిపారు. శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం భక్తుల కోసం ఎర్పాటు చేయడంతో పాటు ఈసీఐఎల్ సోలీస్ హాస్పిటల్ వారిచే భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.

స్వామివారి సేవ ల్లో ప్రముఖులు....

శ్రీచిర్యాల్ లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయ 16వ బ్రహ్మోత్సవాల్లో బాగంగా ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర సినీ ఆటోగ్రఫీ – ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మితల్ దంపతులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభమ అనిల్, రామగుండం ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీ రెడ్డి, కీసర మండల్ ఎంపిపి మల్లారపు ఇందిరా లక్ష్మీ నారాయణ, ధర్మకర్త శ్రీ హరి, కీసర మాజీ ఎంపిటీసీ బెలిదె రమేశ్‌గుప్త,మచ్చాని జంగయ్యాయాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రావణ్‌గుప్త, నాయకులు శివ లింగాల శ్రీనివాస్‌గౌడ్; మంకి రాజులతో పాటు పలువురు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ వేదపండితుల చేత స్వామివారి ఆశీర్వాచనం అందజేసి జ్ఞాపికను అందజేశారు.





## నన్ను వెన్నుపోటు పొడిచిన నేతలు తాండూరు వదిలి వేళ్లారు...

**వాళ్ల అనుచరులు ఎటుగాకుండా పోయింఢ్రు - తక్కువ ఓట్లతో ఓడిపోయా - చచ్చిన తాండూరు వదలా - ఎంపీగా కాసానిని గెలిపించాలని మండలంలో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**





తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (మే 05)ః అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను వెన్నుపోటు పొడిచిన నేతలు తాండూరు వదిలివేళ్లారని మాజీ ఎమ్మె ల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్ర చారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ మండలా ధ్యక్షు లు వీరేంధర్ రెడ్డి అధ్యక్షతన తాండూరు మండలం గౌ తపూర్, అల్లాపూర్, కోట్బాసుపల్లి, మల్కాపూర్, జిను గుర్తి, ఉద్దాండపూర్ స్ట్రీట్ కార్నర్ మి టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... .ఐదు నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో తక్కువ ఓట్లతో ఓడిపో యానని అన్నారు. ఓడినా బాధ లేదని...చచ్చినా తాండూరు వదలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని చెప్పారు. పెన్షన్ రూ.4 వేలు ఇస్తామని రూ.2 వేలు మా త్రమే ఇస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మీ, షాదిమూబారక్ పథకాలు రావ డంలేదని ఆరోపి అచారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు గెలిపించాలని కోరారు. ఈ ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేంధర్ రెడ్డి, రాజప్పగౌడ్, మాధవరెడ్డి, శకుంతల, ఉమాశంకర్ గౌడ్ వెంకటేశం, జైపాల్రెడ్డి,కుర్వ నాగర్జున మొగు లప్ప ప్రదీప్ రెడ్డి సందీప్రెడ్డి అమ్రేష్, ఆర్సీగాడ్, రాంలి ంగారెడ్డి, వెంకటేష్,బసిరెడ్డి, రాకేష్ గౌడ్ సం గప్ప శేఖర్లు ఉన్నారు.

## 6 గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం



యాలాల మేజర్ న్యూస్ (మే 05)ః మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ కర్ణాటక గెలుపుతో జోష్ మీదున్న కాంగ్రెస్.. రాష్ట్రంలోనూ తమ సత్తా చాటేలా కసరత్తులు ముమ్మరం చేసింది. ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రచార హోరు పెంచింది.కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలతో ముమ్మరం చేశాయి,చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి నాయకత్వంలో విస్తృతంగా పేరి రాజేందర్ రెడ్డితో కలిసి ఇంటింటి తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మొహిజ్, గోనెగారీ శ్రీనివాస్(చిన్న) కార్యదర్శి హైమద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్ వార్ల సులేమాన్,మైను,కరణ్ కోట్ బషీర్,సోషల్ మీడియా ఇంచార్జ్ మ్యాదరి నవీన్,బొంబాయి ఫయాజ్, జమీల్, మల్గేరి శివకుమార్, చిన్న,లాలు నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

## ఆలూరులో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం

**బిజెపిలో చేరిన మైనార్టీ యువకులు ఎండి.వాహిద్, ఎండి. ఇర్ఫాన్...**





చేవెళ్ల,మేజర్ న్యూస్ (మే 05): చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ఆదివారం రాత్ర బిజెపి గ్రామ కార్యాలయాన్ని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం ప్రతి కార్యకర్త కృాఎషి చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూడా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఆయన సమక్షంలో మైనార్టీ యువకులు ఎండి. వహీద్, ఎండి .ఇర్ఫాన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి కృాఎష్ణ, బిజెపి గ్రామ నాయకులు తీగ మల్లారెడ్డి, సుదర్శన్,కొండకళ్ళ ఆంజనేయులు, కౌలంపేట్ శేఖర్ గౌడ్, సారా వెంకటేష్, కొండకళ్ళ కృాఎష్ణ, కొండకళ్ళ రాములు, కే. కృాఎష్ణ , భాస్కర్ , శ్రీను, మాణిక్యం, రాములు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్‌రెడ్డి భారి మెజార్టీతో విజయం ఖాయం

**కాంగ్రెస్ నాయకులుకొండల్‌రెడ్డి,సుభాష్‌యాదవ్**



మర్పల్లి మెజర్‌న్యూస్( మే 05) చేవేళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి జి.కొండల్‌రెడ్డి భారీఅ మెజార్టీతొ విజయం ఖాయమనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కొండల్‌రెడ్డి,సుభాష్‌యాదవ్‌లు అన్నారు.మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామంలోని వారి ఫాం హౌజ్‌లో ఏరాపటు చేసినవిలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ గెలిచిన నాలుగు నెలలోనే ఆరు గ్యారంటీలతో సహా ఆగష్టులో 2లక్షల రుణమాపీ చేసుదనీ ప్రజలు ఎక్కడకు వెళ్ళిన కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతుందనీ వారు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలో ఈసార్వత్రిక ఎన్నికలలో 5నుండి 7 వేల మెజార్టీ వస్తుందనీ వారు ధీమావ్యక్తం చేశారు.వికారాబాద్ జిల్లానుండే సిఎం రేవంత్‌రెడ్డి,స్పీకర్ జి ప్రసాద్‌కుమార్‌లుఉన్నారనీ వారు ప్రత్యేక దృష్టితో జిల్లా అభివృద్ధికి 2.50 వేల కొట్లా రూపాయలు ఇప్పటికే మంజూరి ఇచ్చారనీ,ఎన్నికలు కాగానే మరిన్ని నజధులతో అభివృద్ధి చేస్తారీ వారుధీమా వ్యక్త ం చేశారు.రంజిత్‌రెడ్డి కరోనా సమయంలో సైతం బయపడకుండా పేద బడుగు వ ర్గాల ప్రజలకు ఎంతొ చేయూతను అందించారనీ ఆయన సేవలు ఈ పాతానికి అవసరమనీ మళ్ళీకాంగ్రెస్ పారీ అభ్యర్థి అయిన రంజిత్‌రెడ్డిని గెలిపించాలనీ వారు. సూచించారు.ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులుఎం సురేశ్,టి .సురేశ్,ఎం .సురేశ్‌లు ,వెంకటేశ్వర్‌రెడ్డితదితరులు పాల్గోన్నారు.

## నాగారం పలు కాలనీవాసులు బిజెపి పార్టీలో చేరికలు



కీసర, మేజర్‌న్యూస్ః నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో అన్నపూర్ణ ఎంక్లేవ్ మరియు నాగారం వరద బాధిత కాలనీలు అపార్ట్మెంట్లు సుమారు 30 మంది నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి , 5వ వార్డు కంటెస్టెంట్ వల్లాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన పథకాలు దేశ రక్షణ కొరకు తీసుకున్న చర్యలు దేశ అభివృద్ధి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి బూత్ అధ్యక్షుడు సాజి నాయర్, శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు అక్కల సురేష్, రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.

# మండలంలో ఊపందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- అందుగుల, కూభ్యతాండ, అంతంపేటలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బి.కె.ఆర్
- కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో అమలుచేసే 5 న్యాయ పథకాలను ప్రజలకు వివరింపు
- పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 05): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని అందుగుల, అంతంపేట, కూభ్యతాండలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు , ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 5 న్యాయ పథకాలతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధ పథకాలను ప్రజలకు వివరించారు. బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మేలు జరుగుతుందని, ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓట్లువేసి గెలిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరారు. ఆయా గ్రామాలు, తాండలో నిర్వహించిన కార్యక్రమంలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్‌లు కొప్పుల జగన్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, అందుగుల గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బషీరుద్దీన్, పర్వతాలు యాదవ్, పోతులపల్లి శ్రీను, రమేష్, బైకని మల్లయ్య యాదవ్, కొప్పుల శ్రీను, దామర్ల వెంకటయ్య, సీత వేణు, పందుల సత్తయ్య, గ్యార సంజీవ, కొప్పుల పుల్లయ్య గౌడ్, మహేష్ గౌడ్, వెంకటయ్య, గొసుల తిరుపతి, కొప్పుల యదయ్య, ఉడుతల కృష్ణ, నడ్డింపల్లి ఆంజనేయులు, కొప్పుల గణేష్,, సీత అంజయ్య, ఎనమల్ల రమేష్, ఇస్మాయిల్, గోపాల్, కొండల్ గౌడ్, కొప్పుల మహేష్, ఎటెల్లి మాహేష్ రుద్రాక్షల రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉంటే మానసిక ప్రవాంతత లభిస్తుందని మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట చైర్మెన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మర్రిగుంత తండాలో నిర్మిస్తున్న తుల్జా భవాని దేవాలయ స్లాబ్ నిర్మానానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేవారు. దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహకరించి చేయూత అందించాలని ఆయన కోరారు. అడగగానే గుడి నిర్మానానికి సహకారం అందజేసిన ఉప్పల వెంకటేస్‌కు ఈ సందర్భంగా తండా వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, చందు, గోపి, భరత్, తావుర్య, దావూజ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



తుర్కయంజాలు, మేజర్ (న్యూస్ మే 5) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు కాంగ్రెస్ నాయకులు వేముల అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలోకి విస్తృఎతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, అంజయ్య, నక్క రమేష్ గౌడ్, కుమార్ గౌడ్, బుచ్చి రెడ్డి, నర్సింగ్, కొండల్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలి



మణికొండ, మేజర్ న్యూస్ (మే 5): ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలని శరత్‌చంద్ర అన్నారు. మణికొండ మన్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహత్మగాంధీ పార్కులో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కౌన్సిల్ కమీషనర్ శరత్‌చంద్ర ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని ఎన్నికల పర్వంలో వృధా పరచకుండా నిర్చయంగా ఓటు వేసి మంచి నాయకత్వాలను ఎన్నుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్కాపూర్ అధ్యక్షుడు వంశీ, ఆల్ కాలనీ ఫేడరేషన్ కార్యదర్శి ఆంజనేయులు, వీఆర్4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి దిలీప్‌కక్కడ, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం

### పహాడీ షరీఫ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొండల్ యాదవ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జల్ పల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ కొండల్ యాదవ్.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ గ్రామంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని,అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పహాడీ షరీఫ్ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని పహాడి షరీఫ్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకొనే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 5)..... చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని శంకర్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ మున్సిపల్ లోని 13, 14, 15 వార్డులలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడీల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృఎద్ధి సాధించనుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేర్చి తీరుతుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఎంపీ రంజిత్ రెడ్డికి మరో 5 ఏళ్ళు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. మే 13న ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్, మోహన్ రెడ్డి, షేరి అనంతరెడ్డి, ప్రవీణ్ కుమార్, రామచందర్,శ్రీధర్, శ్రీశైలం,కృఎష్ణారెడ్డి, కాశెట్టి మోహన్, పాండురంగారెడ్డి, శ్రీధర్ గౌడ్, తౌఫిక్, మహమూద్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పకుండ నిలబెట్టుకుంటుంది : టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 05): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. ప్రజల ఆధరాభిమానాలతో కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలం గోవిందాయపల్లి , గోవిందాయపల్లి తాండ, వాసుదేవ్‌పూర్ గ్రామాలలో ఆదివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ , డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భీక్య నాయక్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు జగన్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మానాయక్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ లు హామీలు కొన్ని అమలు అయ్యాయని కొన్ని మన జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా కొన్ని గ్యారెంటీ పథకాలు సాధ్యం కాలేదని జూన్ 4 తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడంతో పాటు ఆగస్టు 15న రైతులకు రుణ మాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉన్న హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రావి గారికి ఓటు వేసి గెలిపిస్తే కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే పాంచ్ న్యాయ్ గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని శ్రీనివాస్‌గౌడ్, నివాస్‌రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పాత్లావత్ నరేందర్‌నాయక్, రామునాయక్, మాధారం శేఖర్‌గౌడ్, శివాజీ, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కంగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, బీచ్యనాయక్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శ్రీశైలం, లచ్య, తులసిరామ్, రామకృష్ణ, కేశవులు, రాజుగౌడ్, విట్టల్, సికిందర్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా హిమగిరినగర్ కాలనీ మెథడిస్ట్ చర్చిలో క్రిస్టియన్‌లను కలిసి ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు మిత్ర కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కో ఆప్షన్ సభ్యులు మాలకిరత్నం, పాస్టర్ విల్సన్ కుమార్, సుధాకర్, వెస్టర్న్ కాలనీ అధ్యక్షుడు శాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## తాండూరులో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించిన చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా



తాండూరు మేజర్‌న్యూస్ (మే 05)ః పార్లమెంటరీ ఎన్నికల పురస్కరించుకొని చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా తాండూర్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో పర్యటించారు. ముందుగా పెద్దేముల్ మండల్ కందనెల్లి, యాలాల్ మండలం రాజీవ్ కాలనీ, తాండూర్ పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను, ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. తదనంతరం సెంట్ మార్క్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్ట్రాంగ్ రూమును సందర్శించి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా డబల్ ఓట్ల వివరాలు వాటిపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ పై పరిశీలకులుబిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. పరిశీలకుల పర్యటనలో తాండూర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారులు తారా సింగ్, కిషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, పరిశీలకుల లైసెన్ ఆఫీసర్ శంకర్ నాయక్‌లు పాల్గొన్నారు.

# కారు గెలుపు కర్షకుల గెలుపే

★ దోమ గ్రామంలో జోరుగా ప్రచారం



దోమ, మేజర్‌న్యూస్ (మే 05)ః కర్షక లోకానికి కారు గెలుపు ఎంతో అవసరం అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు కె. రాజిరెడ్డి బీఅరేస్ నాయకులు భోయిని లక్ష్మయ్య,లు తెలిపారు. ఆదివారం దోమ గ్రామ పంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కాసాని జ్ఞానేశ్వర్ తొంబై మూడు కులాలను ఏకం చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ అసమానతల గురించి గొంతు ఎత్తిన నేతగా పేరున్న జ్ఞానేశ్వర్ ను కార్మిక కర్షక లోకం లో గెలిపించుకొని పార్లమెంటు లో ప్రస్తావించాలి అంటే చేవెళ్ల లో కారు గెలవాలని రాజిరెడ్డి ఓటర్లతో ప్రస్తావించారు. ఓటర్ల నుండి మంచి స్పందన కనబడింది ఉచిత హామీలు అమలు కాక పోవడం తో ఓటర్లు కాంగ్రెస్ బీజేపీ లు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు .ఈ ప్రచార కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు ఖాజపాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పు శేకర్,వార్డ్ సభ్యులు డప్పు రమేష్ మైను, సాయిలు నరేందర్,రెడ్డి,శ్రావణ కుమార్ రెడ్డి,యాదయ్య, నరేష్, అశోక్, అంజి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ ఓటును వినియోగించుకున్న 256 మంది

★ మల్కాజ్ గిరి ఎం.పి నియోజక వర్గంలో మొత్తం 837 మందికి హోమ్ టు ఓటు అవకాశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 05)ః మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో ఈ నెల 4 న 256 మంది ఓటర్లు హోమ్ టు ఓటు ను వినియోగించుకున్నారు. ఇందులో మెడ్చల్ నుంచి 99 మంది, మల్కాజిగిరి నుంచి 34 మంది, కూకట్ పల్లిలో ఆరుగురు, కుత్బుల్లాపూర్ నుంచి 165 మంది, కంటోన్మెంట్ నుంచి 52 మంది హోమ్ టు ఓటు వేసుకున్నారు. ఇది ఈ నెల 6 వరకు అలాగే 8 న సెకండ్ దశ ఓటింగ్ ఉంటుంది. 85 ఏళ్లకు పైబడిన దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ కు ఎన్నికల కమిషన్ ఇంటి నుంచి ఓటు వేసుకునే హక్కు కల్పించిన విషయం తెలిసిందే. దీనితో జిల్లా యంత్రాగం తగిన ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే, బూత్ అధికారులు ఇంటింటికీ తిరిగి 969 మందికి 12 డి పత్రాలను పంపిణీ చేశారు. వాటిని తిరిగి సబ్మిట్ చేసిన 837 మందికి ఇంటి నుంచి ఓటు వేసుకునే అవకాశం కల్పించారు. దీనితో, ఈ నెల 4న హోమ్ టు ను ప్రారంభించారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటు సేకరించారు.

# స్వయం ఉపాధితో రాణించాలి

★ మిస్టర్ చాయ్ ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే తనయుడు, టీపిసిసి మెంబెర్ రిత్విక్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మే 05)ః స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణిస్తూ ఎదగాలని పరిగి ఎమ్మెల్యే తనయుడు, టీపిసిసి మెంబెర్ ఆట. రిత్విక్ రెడ్డి అన్నారు. ఆదివారం దోమ మండల కేంద్రంలో మిస్టర్ చాయ్ టీ పాయింట్ స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మిస్టర్ చాయ్ టీ పాయింట్ నిర్వాహకులు టీ ప్రియులకు నాణ్యమైన టీ అందించి వారి నుండి మన్ననలు పొందాలన్నారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రత ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో టీ నిర్వాహకులు సంజీవ్ కుమార్ నాయకులు శివకుమార్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, అనిల్ కుమార్, వెంకటేష్, సాయిబాబు, గోపాల్, సైదులు ,రమాకాంత్, శ్రీనివాస్, రాములు,శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి,రాజేందర్, బుగ్గరెడ్డి,హనుమంతు,రాజేష్, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో మహిళ కాంగ్రెస్ విస్తృత ప్రచారం

★ అభివృద్ధి, సంక్షేమం కోసం పట్నం సునీతను గెలిపించాలి: శ్రీలత బద్రు నాయక్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 05)ః మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని పీర్జాదిగూడ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్ నాయక్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్లో ఆదివారం ఆమె ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత బద్రు నాయక్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందాలంటే పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ప్రచారంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు నందిత గౌడ్, శారద గౌడ్, నిర్మల, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, ఆకుల రాజు, దేనియా నాయక్, వెంకన్నలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగం

★ మండల ఎన్నికల అధికారి ఎంఈఓ అభిబ్ అహ్మద్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 05)ః పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ స్టేషన్కు రాలేని వృద్ధులకు ఇంటి వద్దకు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల సంఘం నిర్ణయించిందని ఎంఈఓ అభిబ్ హమ్మద్ తెలిపారు. మండల పరిధిలోని పుట్టపహాడ్, అంతారం, ముజాహిద్ పూర్, మందిపాల్,అడవి వెంకటాపూర్ తదితర గ్రామాలలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు పోలింగ్ స్టేషన్లకు రానివారు ఇంటి వద్దకు వినియోగించుకున్నారు. సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు వయోభారంతో బాధపడుతున్న వారు తమ ఓటు హక్కును ఇంటి దగ్గరే వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నఎంపీడీవో రామకృష్ణ నాయక్, నరసింహారెడ్డి లింగయ్య స్వరూప లక్ష్మి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 5): మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లతో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హన్మిరెడ్డి, మొగులయ్య, లక్ష్మప్ప, మహేశ్, పాండునాయక్, శ్రీనివాస్, సాయిలు, గోవిందు, సయ్యద్ అప్సర్, మాసప్ప, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలో నంబర్ 1 – పోచారం మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 05) : కేసీఆర్ పాలనలో తెలంగాణను నంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని పోచారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ 9వ వార్డులో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని, ఈ పార్లమెంట్ ఎన్నికలలో రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే అభ్యర్థి గెలుపు దోహదపడుతాయని, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఎన్ని చేపిన ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలయ్య, మధు, శ్రీను, యాది, విగ్నేష్, చందు, నారాయణ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయూలో ఆరు రోజుల స్టాఫ్ డవలప్‌మెంట్ కార్యక్రమం ప్రారంభం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మే, 05): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ప్రొఫెషనల్ టీచర్‌గా కెరీర్‌ను నిర్మించడం–అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై ఆరు రోజుల స్టాఫ్ డవలప్‌మెంట్ కార్యక్రమం ప్రారంభమైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనురాగ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్–ఇన్నోవేషన్స్(ఏసీఈ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వాస్తవాన్ని అర్థం చేసుకోవడం, ప్రొఫెషనల్ టీచర్‌గా మారడం, ప్రతిఫలదాయం, పనితీరు, సిబ్బంది పాత్రలు, బాధ్యతలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు.



# బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 5): మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మకు మద్దతుగా బీజేపీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంతో ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో డీకే.అరుణమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొడంగల్ పట్టణ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జల్ పల్లి పెద్ద చెరువులో ఘోర ప్రమాదం

**- చేపల వేటకు వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు - గల్లంతయిన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పహాడీ షరీఫ్ పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):చేపల వేటకు వెళ్లిన ఐదు గురు యువకులలో ఇద్దరు యువకులు ప్రమాదశవత్తు చెరువులో మునిగి గల్లంతైన సంఘటన పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది.పహాడిషరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.ఎర్రకుంట బార్కస్ కు చెందిన ఐదుగురు యువకులు జల్ పల్లి పెద్ద చెరువుకు చేపల వేటకు ఆదివారం ఉదయం 8గంటలకు వెళ్లారు.చెరువులో గల ఓ గుండు పై ఎర్రకుంట కు చెందిన అబ్దుల్ వాహేద్14, బార్కస్ కు చెందిన ఉస్మాన్ నహది 16,మరో యువకుడు నిలబడి చేపలు పడుతుండగా ప్రమాదశవత్తు ముగ్గురు యువకులు జారీ చెరువులో పడ్డారు.అందులో ఈత వచ్చిన యువకుడు ఒడ్డుకు వచ్చాడు.మిగతా ఇద్దరు యువకులు ఎర్రకుంటకు చెందిన అబ్దుల్ వాహెద్, బార్కస్ కు చెందిన ఉస్మాన్ నహదిలు చెరువులో మునిగిపోయారు.స్థానికులతో సమాచారం అందుకున్న పహాడిషరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ తన సిబందితో జల్ పల్లి పెద్ద చెరువుకు వెళ్లి స్థానిక ఈత గాళ్ళతో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సాయంత్రం 4 గంటల నుండి అగ్నిమాపక బృందంతో గల్లంతయిన యువకుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# తాండూరులో జరిగిన భద్రేశ్వర స్వామి జాతరలో నేతల మధ్య గొడవ, రభస

**- అర్ధరాత్రి జాతరలో నేతల మధ్య తోపులాట, గొడవ -గొడవను కంట్రోల్ చేయవల్సిన పోలీసులు శోద్యం చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైనం -ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గీయుల మధ్య గొడవ**





తాండూరు మేజర్ న్యూస్ (మే 05): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ భవిగి భద్రేశ్వర స్వామి వారి జాతరలో శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో తీవ్ర గొడవ, రభస జరిగింది. స్వామి వారి జాతర ఉత్సవాల్లో ఇలాంటి గొడవలు జరగడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిల వర్గీయుల మధ్య తీవ్ర గొడవ జరిగింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో రథోత్సవానికి హారతి ఇచ్చే ముందు ఈ గొడవ నెలకొంది. జాతర వేడుకల్లో భాగంగా రథోత్సవానికి పూజలు చేసి హారతి ఇచ్చి రథాన్ని లాగడం సంప్రదాయం. ఈ నేపథ్యంలో హారతి ఇచ్చే ముందు రెండు పార్టీల నేతల మధ్య గొడవ మొదలై ఒకరికొకరు నెట్టుకుంటు, నువ్వెంత అంటే నీవెంత అని తిట్టుకున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గీయులే ఎక్కువగా గోడవపడ్డారు. ఇంత గొడవ జరుగుతున్న అక్కడనే ఉన్న పోలీసు అధికారులు నోరు మేధపకపోవడం కోసమెరుపు. పోలీసులు సరైన కంట్రోల్ చేయకపోవడం తోనే గొడవ అధికంగా జరిగిందని చెప్పవచ్చు. తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ సరైన రీతిలో వ్యవహరించలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి గొడవ గత ఏడాది జాతరలో కూడా జరిగిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ ఐన పట్నం మహేందర్ రెడ్డి,అప్పట్లో ఎమ్మెల్యే గా ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డి వర్గీయుల మధ్య తీవ్ర గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఆ గొడవ నేపథ్యంలోనే అప్పట్లో టౌన్ సిఐగా ఉన్న రాజేందర్ రెడ్డిని మహేందర్ రెడ్డి తీవ్ర భూతు పదాలతో తిట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిన విషయం తెలిసిందే. గతంలో జరిగిన సంఘటనను పునరుద్ధం కాకుండా పోలీసు అధికారులు, ఎండోన్మెంట్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. స్వామి వారి సన్నిధిలో ఇలాంటి గొడవలు జరగడం మంచి పద్ధతి కాదని పలువురు అంటున్నారు. ఏదేమైనా నిర్లక్ష్యం అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోని, గొడవకు కారణం ఐన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ వ్యక్తం అవుతోంది.

# ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**- నిరుపేదలకు నిలువెత్తు సాక్షంగా కాంగ్రెస్ పార్టీ - ఇందిరమ్మ పాలన మళ్లీ రావాలి**

**- రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి -మాజి శాసన సభ్యులు తీగల కృషాణ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 30 వ 35వ 13వ డివిజన్లో ప్రశాంత్ నగర్ ఫేస్ 1 మురళీకృష్ణ నగర్ భాగ్యనగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13,30,35 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మీర్పేట్ మాజీ ఎంపీటీసీ దేరంగుల యాదయ్య ఆధ్వర్యంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతా రంజిత్ రెడ్డి తో కలిసి ఎన్నికల భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు నేరెళ్ల శారద హాజరై,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున మెజార్టీ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీ అమల్లో భాగంగా ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొనియాడారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని తీగల కృష్ణారెడ్డి కోరారు. మాజీ ఎంపీటీసీ డి. యాదయ్య మాట్లాడుతూ... నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రంజిత్ రెడ్డి ని పార్లమెంటు ఎంపీగా గెలిపించాలని కోరారు. యావత్ భారతదేశం ప్రజలందరూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అనుకుంటున్నారన్నారు. ప్రజలందరూ మార్పు కోరుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు పరువులు మహిళలు కార్పొరేటర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 05):చేవెళ్ల పార్లమెంట్లో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ గెలుపు లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలోని శేర్లింగంపల్లి రాజేందర్ నగర్ మహేశ్వరం నియోజకవర్గాలలో ఈనెల ఆరవ తేదీ అనగా రేపు జరిగే కల్వకుంట్ల తారకరామారావు రోడ్డు షో కార్నర్ మీటింగ్లను విజయవంతం చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పిలుపు ఇచ్చారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ఆర్టిఏ ఆఫీస్ దగ్గర సాయంత్రం 6 గంటలకు రాజేందర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవ్పల్లి గణేష్ నగర్ చౌరస్తా వద్ద మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం ఏడు గంటలకు రోడ్డు షో కార్నర్ మీటింగ్లలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ బస్సు యాత్రకు విశేష స్పందన వస్తుందని గ్రేటర్ పరిధిలోని కేటీఆర్ ప్రచారానికి కూడా అనూహ్య స్పందన వస్తుందని మాజీ మంత్రి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు బి ఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆమె అన్నారు.

# మూడోసారి కూడా మోదీ సర్కారే

**- బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణమ్మ భారీ మెజారిటీతో గెలుపు ఖాయం**

**- బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి**



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 5): దేశంలో మూడోసారి కూడా మోదీ సర్కార్ ఏర్పాటవుతుందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన కొడంగల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూనంచంద్‌లాహోటీ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల వారి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ గెలుపుకు దోహదం చేస్తాయన్నారు. డీకే.అరుణ గెలుపుతో మహబూబ్‌నగర్ జిల్లా అన్నీ విధాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, యువత, ప్రజలు బీజేపీవైపే మొగ్గు చూపుతున్నారన్నారు. పదేళ్ల మోదీ పాలనలో దేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, గంటి సర్వేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, బందెప్ప, కుంద్రు నర్సిములు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెడ్ల కృతజ్ఞత సభ

**జయప్రదం చేయాలని రెడ్లకు పిలుపు నిచ్చిన శశిధర్ రెడ్డి**



శామీరేపేట, మేజర్ న్యూస్ (మే 05): దశాబ్దకాల రెడ్ల పోరాటాన్ని గుర్తించి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెడ్ల కృతజ్ఞత సభ ను మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో రెడ్డి జే ఏ సి ఆధ్వర్యంలో నేడు సోమవారం సాయంత్రం 5గంటలకు నిర్వహించబడుతుందని అలాగే ఈ సభలో రెడ్ల హక్కుల కోసం పోరాడిన ఉద్యమ కారులకు ప్రభుత్వ పెద్దలచే సన్మానం , గుర్తింపు పత్రం బహుకరణ చేయడం జరుగుతుందని దేవర్ యాంజల్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్టా శశిధర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి రెడ్డి సోదరు లందరూ కుటుం బసమేతంగా విచ్చేసి కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని కోరారు.



# ఈ నెల 11న వికారాబాద్‌కు అమిత్ షా రాక

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే05):దేశం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బీజేపీ అధికారంలోకి రావాలని,బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనందరి పై ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి నివాసంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 11న వికారాబాద్ కు అమిత్ షా రాక సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశంలో బీజేపీ అధికారం చేపడుతుందని,చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి గెలుపు ఖాయమన్నారు.దేశ చరిత్రలో తక్కువ సమయంలో కాంగ్రెస్ పై వ్యతిరేకత వచ్చిందని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు.బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి,అధికారం కోల్పోయిందని విమర్శించారు.బీఆర్ ఎస్ లో ఎంపీగా ఉండి కాంగ్రెస్ ఎంపీ గా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి అనేక స్కాములు చేశారని మండిపడ్డారు.మొక్క జొన్నల కొంభకోణాలపై పూర్తి సమాచారం ఉందని తెలిపారు.ప్రజలు ఎవ్వరికీ ఎంపిక చేసుకుంటే న్యాయం జరుగుతుందో నిర్ణహించుకునే సమయం అస్పనంమైందని,మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,గతంలో ఎంపీగా ఉన్నపుడు ఏ ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు.బీజేపీ అభ్యర్థి కొండా ఏ హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ ఇచినట్లేనన్నారు. బీజేపీ కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిందని అన్నారు.కరోన సమయంలో 140 కోట్ల మందికి వ్యాక్సిన్ ఇచ్చారని,దీనితో ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు.బీజేపీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ తో ముందుకు సాగుతుందని,భారీ మెజారిటీతో బీజేపీ ని గెలిపించాలని కోరారు.అమిత్ షా మాట్లాడినట్లు, ఫేక్ వీడియో తయారు చేసి కాంగ్రెస్ విడుదల చేసిందని,రిజర్వేషన్లు తీసేస్తారని తప్పుడు ప్రచారం చేస్తే ఢిల్లీలో కంప్లైంట్ చేశారని,.రిజర్వేషన్లు తొలగించే అవకాశం లేదన్నారు.ఇలాంటి ప్రచారాలు చెయ్యొద్దు,నమ్మొద్దు,ఫేక్ వీడియో చేసిన కాంగ్రెస్ నాయకులపై ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ప్రధాని 24/7 ప్రజల కోసం పని చేస్తారు.భవిష్యత్ కొరకు,పిల్లల కొరకు,3వ ఆర్థిక శక్తిగా మార్చేందుకు నరేంద్ర మోడీ కావాలని దానికి బీజేపీకి ఓటు వేయాలని కోరారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి మాట్లాడుతూ.... ఈ నెల 11న కేంద్ర మంత్రి హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని, ఈ సమావేశం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఏపి కళాశాలలోని గ్రౌండ్ లో ఉంటుందన్నారు.దీనికి బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.శివ రాజ్ , జిల్లా కోశాధికారి పోకల సతీష్ ,కెపి రాజ్, బీజేవైఎం నాయకులు అనిల్ యాదవ్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వాగ్దానాలు అమలు చేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి..

### తెలంగాణ హక్కుల కోసం పోరాడే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

### ఎన్ఎఫ్‌సినగర్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మే, 05): ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయ డంలో విఫలమైన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, తెలంగాణ హక్కుల కోసం పోరాడే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ రెండవ వార్డు పరిధి ఎన్ఎఫ్‌సినగర్‌లో ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేశారు. ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రమాదేవి మహిపాల్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అమలు కానీ అనేక వాగ్దానాలతో ప్రజలకు ఆశ చూపి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారని, నేడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించారని అన్నారు. నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు తీవ్ర విసుగును ప్రదర్శిస్తున్నారని అన్నారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సీఎంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరితహారం, దళితబంధు, బీసి బంధు, గురుకులాలు తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. మధుర ట్రస్టు ద్వారా అనేక సేవలందించిన బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు జనగామ యాదగిరి రావు, మాజీ సర్పంచ్ స్టీవెన్, మాజీ వార్డు సభ్యురాలు వడ్లకొండ శివయ్య, ఎస్.శివ, రామచంద్రం, బండాల ప్రేమలత, పందిరి శశికళ, మాధవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారు పేదల జీవితాల్లో వెలుగులు నింపింది

- ★ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకేర వజ్రేష్ యాదవ్
- ★ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి
- ★ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 05)ః కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన గ్యారంటీలతోసీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకేర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ 2వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు తెలంగాణ తెలంగాణ దశ, దిశ మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణబద్దులై పాలనా పగ్గాలు చేపట్టిన తొలినాళ్ళలోనే ఉద్యోగ నియామకాలు చేపట్టడం, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ ఆగష్టు 15లోపు చేసేందుకు హామీ ఇచ్చిన విషయాన్ని వివరించారు. కాంగ్రెస్ సర్కార్ తోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి, భద్రత, సమగ్రత, సుస్థిరత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని భారీ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి ప్రాజెక్టు చేపడతారని చెప్పారు. కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దక్షత, -ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని ఆధరిస్తున్నారని అన్నారు, కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమర్ సింగ్,పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, నాయకులు దర్గ దయాకర్ రెడ్డి. పాశం రాజు యాదవ్, సుక్క జయేందర్, బొట్టుమంచి సునీల్, దక్షిణ పంచవటి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహా రావు, సూర్యోదయ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస రావు, ప్రతినిధులు సుబ్బారావు, వెంకట రెడ్డి, మాధవ రావు, వేణు రాథోడ్, రమణా రెడ్డిలతో పాటు పలు కాలనీలకు చెందిన వారు పాల్గొన్నారు.



## కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మే 05)ః మోమిన్ పెట్ మండల పరిధిలోని మోరంగ పల్లి గ్రామంలో బి ఆర్ఎస్ ప్రచారం జోరందు కుంది బి ఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మొరంగ పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి మల్లారెడ్డి మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరిగూడెం కృష్ణ పేర్కొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు బి ఆర్ఎస్ పార్టీ గతంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కుంటూ ప్రజలుబి ఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో పూటకు మాటలు వాగ్దానాలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు. ప్రజలు గమనించి ఆలోచించాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోబి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, భూపతి రెడ్డి, నరసింహులు, రవీందర్, మోష, భుజంగ రెడ్డి, డి. నరసింహులు, వెంకటయ్య, మల్లయ్య, యువజన, సంఘాలు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



పరిగి రూరల్ న్యూస్ (మే 05)ః పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో మండల అధ్యక్షులు పరశురామ్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కు ఎన్నికల ప్రచారంజోరుగా నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలనిగ్రామస్తులను కోరారు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా అనారోగ్యము కారణంగా ఆలూరి భీమయ్య మరణించారని తెలుసుకొని బీమయ్య కుటంబీకులని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గణేశ ,మండల ప్రధాన కార్యదర్శి సవేరా మహమూద్ ,యువజన నాయకుడు సాయి రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,రాఘవేందర్ రెడ్డి , రాములు ,వివేకరెడ్డి ,ఆలూరి శ్రీశైలం, బోడ రాంచెంద్రి, రావుల పల్లి రాములు, నర్సింలు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైలెట్

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మే 05)ః అభిమాని జన్మదిన వేడుకల్లో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గౌతపూర్ గ్రామానికి చెందిన బోయిని రాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రోహి త్రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనడంతో అభిమాని సం తోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోయువకులు ఉన్నారు.

## రాకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



దోమ, మేజర్ న్యూస్ (మే 05)ః పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దోమ మండలపరిధిలోని రాకొండలో గ్రామ నాయకులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేరిన దౌల్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 05)ః మండలంలోని బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ చేరారు. దౌల్తాబాద్ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రమోద్ రావు మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి పిఏసిఎస్ శేరి వెంకట్ రెడ్డి పాటు నలుగురు ఎంపిటిసిలుమాజీ సర్పంచ్ లు పాటు 100మంది కార్యకర్తలు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తిరుపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ చేరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావు చెల్లాపూర్ మాజీ సర్పంచ్ మండల నాయకులు తదితరులు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే మహిళా సాధికారత

**- కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 05): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే మహిళలకు రక్షణ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సమకూరి మహిళా సాధికారత జరిగిందని మాడ్గుల మండలం కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళలు అనేక అగచాట్లకు గురికాగా నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమపథకాలు అమలవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ఆదివారం మండల పరిధిలోని గుడితాండలో తాజా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనురాధకిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఆమెను స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ స్వప్నసురేష్‌నాయక్‌లు గిరిజన సంప్రదాయ దుస్తులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలతో పాటు మహిళాభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళాన్యాయం పథకంలో భాగంగా మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయల నగదు బదిలీ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలలో 50శాతం రిజర్వేషన్‌లు కల్పించడమే కాకుండ శ్రమికన్యాయంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి కూలీలకు రోజువారిగా 400 రూపాయల కూలి గిట్టుబాటయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని వివరించారు. అంతేగాకుండ 25 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య సంరక్షణ చేసి శ్రామికులను ఆదుకుంటుందని తెలిపారు. అదేవిధంగా యువత కోసం యువ న్యాయం పథకం ద్వారా యువకులకు 30లక్షల ఉద్యోగాలు కల్పించి డిగ్రీ, డిప్లొమా హోల్డర్లకు అంప్రెంటీస్ షిప్ కింద లక్ష రూపాయల ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రజలంతా చేతగుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని అనురాధకిషన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, కీరియా నాయక్, పాండు నాయక్, నరియానాయక్, బాలునాయక్, పుల్యానాయక్, మధునాయక్, సాగర్ నాయక్, స్థానిక మహిళలు లలిత, బుజ్జి, జ్యోతి, మక్మనా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన భవిష్యత్తుకు చెత్త నిర్వాహణ ఎంతో కీలకం : నరేందర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05): స్వచ్ఛమైన భవిష్యత్తుకు చెత్త నిర్వాహణ ఎంతో కీలకమైందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన ప్రముఖ పర్యావరణ, సామాజికవేత్త నరేందర్‌బాబు అన్నారు. గచ్చిబౌలిలోని తెలంగాణ టెక్నాలజీ స్టార్ హబ్‌లో వ్యర్థ పదార్థాల నిర్వాహణపై దృష్టి సారించిన వినూత్న స్టార్టప్ కంపెనీ గుడి బ్యాగ్ వారు పర్యావరణం, సామాజిక సేవ చేస్తున్న వారిని గౌరవించారు. ఈ కార్యక్రమానికి నరేందర్‌బాబును ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రై వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇండ్లు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్ల నుంచి డ్రై వేస్ట్ సేకరించి రీ సైకిల్ ప్రాసెసింగ్ ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డులో కాంగ్రెస్‌కు మద్దతుగా కౌన్సిలర్ ఉషారాణి ప్రచారం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 05) : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఆదివారం 17 వ వార్డులో ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కుడు జల్లి వెంకటేష్, 17 వ వార్డు యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీజీనల్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు సర్వే పనులు షురూ

**- కొందుర్గు మండల చుక్కమెట్టు మీదుగా అధికారుల మార్కింగ్ - ఎవరి భూములు పోతాయోనంటూ అన్నదాతలు గుసగుసలు**

**- రోడ్డుపై ఇచ్చిన మార్కింగ్ ఫైనల్ చేస్తారా... లేక మారుస్తారా.. -పల్లెల్లో మొదలైన రీజీనల్ రింగ్ రోడ్డు చర్చలు**






కొందుర్గు,మేజర్ న్యూస్ ( మే 05) : రీజీనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు సర్వేపనులు మొదలు పెట్టారు. రోడ్డు ఏటువైపు నుండి ఎన్ని మీటర్ల వరకు వెళ్తుందనే వివరాలతో రోడ్డుపై మార్కింగ్ ఇస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామం శివారులోని పాలాద్ రహదారిపై అధికారులు రోడ్డుపై మార్కింగ్ చేశారు. రేగడిచిల్కమర్రి, టేకులపల్లి, చుక్కమెట్టు గ్రామం మీదుగా కొన్ని గ్రామాలను కలుపుకుని రీజీనల్ రింగ్‌రోడ్డును నిర్మించేందుకు అధికారులు సర్వేపనులు ఇప్పటికే ప్రారంభించారు. ఆయా గ్రామాల పరిధిలోని ఏ సర్వేనెంబర్‌లో ఎంత భూమి రీజీనల్ రింగ్‌రోడ్డుకు వెళ్తుందనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వలేక పోవడంతో అన్నదాతలు చర్చల్లో మునిగి పోయారు. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందో అని భయం..తో రైతులు కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. అధికారుల ఇచ్చిన మార్కింగ్ ఫైనల్ చేస్తారా... లేక మరోమారు మారుస్తారా.. అనే విషయాలను సైతం గ్రామాలలో చర్చలు జోరందుకున్నాయి. ఇప్పటికే రెండు సార్లు మార్కింగ్ ఇచ్చి వదిలి వేయడంతో మూడోసారి ఇచ్చిన మార్కింగ్ మాత్రం ఫైనల్ చేస్తారా..లేదా.. అనే సందిగ్ధంలో అన్నదాతలు, ప్రజలు ఉన్నారు. ఎవరి వ్యవసాయ భూములు ఎంత మేరకు పోతాయో అనే అనుమానంతో అన్నదాతలు సందిగ్ధంలో పడిపోయారు. రీజీనల్ రింగ్‌రోడ్డు వస్తే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ మరికొంత మంది మాత్రం తమకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమి రోడ్డుకు వెళ్తే తమ జీవనోపాధి ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ సందిగ్ధం నడుమ రీజీనల్ రింగ్ రోడ్డు పనులకు ఎలా సర్వే చేస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠం నెలకొందని చెప్పవచ్చు.

**ఉన్న భూములు పోతే తమ జీవనోపాధి ఎలా**
**టేకులపల్లి రైతు కావలి నాగేష్**



ఏళ్ళ తరబడి సాగుచేస్తున్న వ్యవసాయ భూమి రీజీనల్ రింగ్ రోడ్డులో పోతే తమకు జీవ నోపాది ఎలా అంటూ టేకులపల్లి గ్రామా నికి చెందిన రైతు నాగేశ్ ప్రశ్నించారు. జీవనోపాది మార్గాన్ని చూపించడంతో పాటు ప్రైవేట్ మార్కెట్ అనుగుణంగా భూమి ధరను చెల్లించి తమను ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. అప్పుడే భూములు ఇచ్చిన రైతులు కొంత మెరకు ఆర్థికంగా నెలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కోన్నారు.

**రీజీనల్ రింగ్ రోడ్డు వస్తే మా ప్రాంతం అభివృద్ధి**
**మాజీ వార్డు సభ్యులు కావలి రాజేందర్**



వెనక బడిన ఈ ప్రాంతం నుండి రీజీనల్ రింగ్‌రోడ్డు వస్తే అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని ముట్పూర్ మాజీ వార్డు సభ్యులు కావలి రాజేందర్ అన్నారు. ఇప్పటికే అధికారులు సర్వే చేశారని, ఏ సర్వేనెంబర్ నుండి ఎంత భూమి వెళ్తుందనే విషయంపై స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. రవాణ సౌకర్యం ఉంటే వ్యవసాయ ఉత్పత్తులకు ఎంత మేలు జరుగు తుందని, దాంతో ఈ ప్రాంత అన్ని రంగాల్లో అభి వృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కోన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 05): పిడుగుపాటుకు ఓ మహిళ మృతి చెందింది. ఆమనగల్లు పట్టణ సమీపంలో ఆదివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఆమనగల్లు పట్టణానికి చెందిన కావలి లక్ష్మయ్య భార్య కావలి పద్మమ్మ (45) రోజు మాదిరిగా వ్యవసాయ పొలానికి గొర్రెలు మేపడానికి వెళ్ళింది. గుర్రంగుట్ట సమీపంలోని తమ వ్యవసాయ పొలంలో గొర్రెలు మేపుతుండగా ఈదురుగాలులతో అకాలవర్షం కురవడంతో సమీపంలోని చెట్టు కిందికి వెళ్ళింది. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడటంతో చెట్టు కింద ఉన్న పద్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త లక్ష్మయ్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన పద్మమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె బంధువులు, కుటుంబసభ్యులు కోరారు. మృతురాలి కుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పరామర్శించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ ఇస్రా యిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ పెంటయ్య గౌడ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. పెంటయ్యగౌడ్ మృతి విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుబానికి తన సంతాపాన్ని తెలియజేస్తు మృతుడు పెంటయ్య గౌడ్ దాహన సంస్కారానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చినా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ జంగయ్య, రాజు, కిరణ్, రవి, రాజు, అంతయ్య, పాల్గొన్నారు.